
www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం
05-09-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 02 | సంచిక : 54 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## భారత్ ముందే హెచ్చరించింది

- వినకపోవడం వల్ల ఐరోపా దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నాయి
- చౌకగా దొరికే విదేశీ వస్తువుల దిగుమతికి అనుమతించాం
- దీంతో ఐరోపా దేశాల్లో పరిశ్రమలు దెబ్బతిన్నాయి
- విదేశీ సరఫరాదారులపై ఆధారపడాల్సి వస్తోంది
- బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్



5

## 'ధర్తీపకడ్' ఇక లేరు

- 280కుపైగా ఎన్నికల్లో పోటీ
- ఒక్కసారి కూడా దక్కని విజయం
- ఇందిరా గాంధీ నుంచి వాజ్‌పేయిా వరకు ప్రముఖ నేతలకు ప్రత్యర్థిగా బరిలోకి
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లోనూ నామినేషన్
- సామాజిక సేవతోనూ ప్రత్యేక గుర్తింపు




5

తెలంగాణ మలిదశ ఉద్యమ గళం

## ప్రొ. కోదండరాం



**ఆచార్య ముద్దసాని కోదండరామ్ (ప్రొఫెసర్ కోదండరాం) తెలంగాణ ఉద్యమ చరిత్రలో, సమకాలీన రాజకీయ పరిణామాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విశిష్టమైన పేరు. ఉపాధ్యాయుడిగా వందలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన మేధావిగా, హక్కుల పోరాటకర్తగా సమాజ శ్రేయస్సుకు శ్రమించిన ప్రజా బంధువుగా, తెలంగాణ పరిరక్షణ సమితి చైర్మన్‌గా నాటి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని శాంతియుత మార్గంలో అగ్రభాగాన నిలిపిన ప్రజా నాయకుడిగా ఆయన ప్రయాణం అత్యంత స్ఫూర్తిదాయకం. సాధారణ ఉపాధ్యాయుడి స్థాయి నుంచి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కోట్లాది మంది ప్రజలను ఏకం చేసిన "ఉద్యమ సారథి" వరకు కోదండరాం జీవిత విశేషాలు, ఆలోచనా దృక్పథం, ఆయన చేసిన సేవల గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం..**

ప్రొఫెసర్ కోదండరాం 1955 సెప్టెంబర్ 5న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుతం మంచిర్యాల జిల్లా) నెన్నెల మండలం జోగాపూర్లో జన్మించారు. ఆయన పూర్తి పేరు ముద్దసాని కోదండరామిరెడ్డి. ప్రాథమిక విద్యమంచిర్యాల, వరంగల్ జిల్లాల్లో పూర్తి చేశారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో డిగ్రీ పొందారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్ (రాజనీతి శాస్త్రం)లో ఎంఏ పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రతిష్టాత్మకమైన జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (న్యూఢిల్లీ) నుంచి రాజనీతి శాస్త్రంలో ఎంఫిల్ పట్టా అందుకున్నారు. విద్యార్థి దశ నుంచే సమాజంలో నెలకొన్న అసమానతలు, గ్రామీణ సమస్యలపై తీవ్రంగా ఆలోచించేవారు. ఢిల్లీ జేఎన్‌యూలో చదువుకునే సమయంలో అంతర్జాతీయ, జాతీయ రాజకీయ పరిణామాలు, సామాజిక పోరాటాలపై లోతైన అవగాహన పెంచుకున్నారు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన వృత్తి జీవితాన్ని బోధన వైపు మళ్లించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ విభాగాధిపతిగా, ప్రొఫెసర్‌గా మూడు దశాబ్దాల పాటు సేవలు అందించారు. కేవలం పాఠ్యపుస్తకాల్లోని సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రత్యక్ష పరిస్థితులను, రాజకీయ వ్యవస్థల తీరుతెన్నులను విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా చెప్పేవారు. ఉస్మానియా యూనివర్సిటీలో వేలాది మంది విద్యార్థులకు ఆయన గైడ్‌గా, దిశానిర్దేశకుడిగా వ్యవహరించారు. ఉస్మానియా వేదికగా పెరిగిన చైతన్యంలో కోదండరాం పాత్ర ఎంతో కీలకమైనది. ప్రొఫెసర్ కోదండరాం కేవలం ఒక గదికే పరిమితమైన విద్యావేత్త కాదు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంలో ఎప్పుడూ ముందుండేవారు. **1980-90**ల కాలంలో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘంలో చురుగ్గా పనిచేశారు. ప్రసిద్ధ హక్కుల నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్‌తో కలిసి అనేక మానవ హక్కుల ఉల్లంఘనలపై గళం విప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు, నీటిపారుదల ప్రాజెక్టుల వల్ల విస్థాపితులవుతున్న గిరిజనుల సమస్యలపై అనేక నివేదికలు రూపొందించారు. పాలమూరు, నల్గొండ జిల్లాల్లో నీటి పారకంలో జరుగుతున్న వివక్షను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజల్లో చైతన్యం తెచ్చారు. 2009లో కేసీఆర్ నిరాహార దీక్ష అనంతరం తెలంగాణ ఉద్యమం మలిదశ రూపుదిద్దుకుంది. రాజకీయ పార్టీల సరిహద్దులకు అతీతంగా, తెలంగాణ పౌర సమాజాన్ని, ప్రజా సంఘాలను, రాజకీయ పక్షాలను ఒకే తాటిపైకి తెచ్చేందుకు తెలంగాణ ప్రాంతీయ ఐక్య కార్యాచరణ సమితి ఏర్పడింది. దీనికి సర్వసమ్మతంగా ప్రొఫెసర్ కోదండరాం చైర్మన్‌గా ఎంపికయ్యారు. టీజేఏసీ అధ్యక్షుడిగా కోదండరాం వహించిన పాత్ర భారత నిరసన ఉద్యమాల చరిత్రలోనే నిలిచిపోతుంది. లక్షలాది మంది ప్రజలు పాల్గొన్న ఉద్యమాన్ని ఎక్కడా హింసాత్మకం కాకుండా, గాంధేయ మార్గంలో నడిపించడంలో ఆయన మేధస్సు, సంయమనం ప్రధాన పాత్ర పోషించాయి. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కోదండరాం రూపొందించిన చారిత్రాత్మక నిరసన కార్యక్రమాలలో మిలియన్ మార్చ్ (2011 మార్చి 10) ఒకటి. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పై ఆంక్షలను ధిక్కరించి లక్షలాది మందితో నిర్వహించిన మిలియన్ మార్చ్ ఉద్యమ రూపురేఖలనే మార్చేసింది. సకల జనుల సమ్మె (2011 సెప్టెంబర్ అక్టోబర్) వరుసగా 42 రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, ఉపాధ్యాయులు, బొగ్గు గని కార్మికులు సమ్మె చేయడంలో కోదండరాం నాయకత్వ సమర్థత వ్యక్తమైంది. రోడ్లపైనే వంటలు చేసి నిరసన తెలిపే సామూహిక వంటావార్పు కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని ప్రతి ఇంటికి, పల్లెకూ చేర్చారు. తెలంగాణ మార్చ్ పేరుతో ప్రతి జిల్లాలోనూ లక్షలాది మందితో సభలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాంత వైవిధ్యం, ఇక్కడి నీళ్లునిధులునియామకాల నిరసనలకు సంబంధించిన గణాంకాలను, చారిత్రక సాక్ష్యాలను సైంటిఫిక్ నివేదికల రూపంలో అందించి కేంద్ర కమిటీలను ఒప్పించడంలో విశేష కృషి చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడింది. రాష్ట్ర సాధన తర్వాతి కాలంలో ప్రొఫెసర్ కోదండరాం తన విధిని కేవలం రాష్ట్ర సాధనతో ముగించలేదు. నవ తెలంగాణలో ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, నిరుద్యోగ సమస్యలపై దృష్టి సారించారు. పాలనలో ప్రజాస్వామ్య విలువలు తగ్గకూడదని, అమరుల ఆశయాలు నెరవేరాలని భావించి 2018లో "తెలంగాణ జన సమితి" అనే రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలిచారు. ప్రస్తుతం తెలంగాణ శాసనమండలి సభ్యుడిగా, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడిగా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు.

కోదండరాం..ఎంతటి ఉన్నత పదవిలో ఉన్నా, ఎంతటి ఉద్యమాన్ని నడిపినా ఆయన అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారు.

ఉద్యమంలో ఎంతటి ఉద్రిక్త పరిస్థితులు ఎదురైనా నిదానంగా, వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకునేవారు. వివిధ రాజకీయ సిద్ధాంతాలు, భావజాలాలు కలిగిన సమూహాలను ఒక్కటి చేయడం ఆయన శైలికి నిదర్శనం. ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ చరిత్రలో ఒక వ్యక్తి కాదు, ఒక ఉద్యమ శక్తి. తరగతి గదిలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, కోట్ల మంది హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడిగా ఎదిగింది. అధికారం కన్నా ఆశయాలే ముఖ్యం అని నమ్మిన కొద్దిమంది నాయకులలో ఆయన ఒకరు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన సాగిస్తున్న ప్రయాణం తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.

- డా.కాచం సత్యనారాయణ
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు

## ప్రాజెక్టు పనుల వేగం పెంచండి

- బడ్జెట్ వివరాలు ఇవ్వండి
- ప్రాజెక్టు ఫేజ్-2కు సంబంధించిన పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలి
- పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి
- అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



5



# ఆశలపల్లకిలో నేతలు

### మూడు మంత్రి పదవులు.. భారీగా ఆశావాహులు

### కేబినెట్‌లో మూడుకు పెరిగిన ఖాళీల సంఖ్య

- అసెంబ్లీ ముగిసిన తర్వాత కేబినెట్ విస్తరించే అవకాశం
- కేబినెట్ విస్తరణకు అధిష్టానం నుంచి అనుమతిచ్చినట్లు సమాచారం
- బీసీ సామాజికవర్గం నుంచి ముందువరుసలో ఆది శ్రీనివాస్..
- రెడ్డి కోటాలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేరు..
- పరిశీలనలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు కూడా
- లంబాడాలకు ఇచ్చేట్టు అయితే రేసులో బాలునాయక్

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ చర్చ మొదలైంది. ఇప్పటికే రెండు మంత్రిత్వ శాఖలు ఖాళీగా ఉండగా.. తాజాగా కొండా సురేఖ ను బర్తరఫ్ చేయడంతో మరో బెర్తు ఖాళీ అయ్యింది. తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో త్వరలోనే కేబినెట్ విస్తరణ ఉండొచ్చన్న ఊహాగానాలు పెరిగిపోయాయి. ఇన్నాళ్లు కేబినెట్‌లో రెండు పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు సురేఖను తప్పించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది. మరి ఈ మూడు మంత్రి పదవులను ఎప్పుడూ భర్తీ చేస్తారనే చర్చ తెరపైకి వచ్చింది. కేబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందా..? ఆ అవకాశమే ఉండదా..? అనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లోనే కాకుండా తెలంగాణలో కూడా నడుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత.. కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించే అవకాశముందట. ఇప్పటికే ఈ విషయంలో అధిష్టానం నుంచి అనుమతి తీసుకున్నట్టు కాంగ్రెస్ వర్గాలంటున్నాయి. ముహూర్తం ఫిక్స్ చేసుకోవాల్సింది సీఎం రేవంతే. కేబినెట్ విస్తరణలో బీసీ సామాజికవర్గానికి అవకాశం దక్కడం పక్కానే. ఎందుకంటే బీసీ మంత్రి అయిన కొండా సురేఖను పదవి నుంచి తప్పించినందున... బీసీ సామాజికవర్గం నుంచి ఒకరిని కేబినెట్‌లోకి తీసుకోవడం ఖాయమే. మరి ఛాన్స్ దక్కేదెవరికి..?

ఆశావహులు అనేకమంది ఉన్నారు. బీసీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నారట. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు కూడా పరిశీలనలో ఉందట. కేబినెట్ నుంచి తప్పించింది మహిళను కదా... ఆ ప్లేస్‌లో మహిళనే తీసుకోవాలి కదా..? అనే చర్చకు స్పేస్ ఇవ్వకుండా ముగ్గురు మహిళా నేతలకు పదవులు ఇచ్చేశారు. ఇక మిగిలిన రెండు మంత్రి పదవులను ఎలా భర్తీ చేయాలి..? రెడ్డి సామాజిక వర్గానికి ఒక పదవి ఇవ్వడం పక్కా. ఆ కోటాలో నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. పైగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి ఒక్క మంత్రి కూడా లేరు. దీంతో ఆ జిల్లాకు అవకాశం.. మిగతా5లో...

## పొదుపుగా వాడుకోండి

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు
- విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలి
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలి
- కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యమివ్వాలని విభజన చట్టం చెబుతోంది
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన

5




## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం
- ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు
- ఇస్రో విజయం.. దేశానికి గర్వకారణమన్న ప్రధాని మోదీ



5

## సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ త్వరగా ఇవ్వండి

- ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లకు పూర్తినష్టపరిహారం చెల్లిస్తాం
- అవసరమైతే పరిహార నిధులను ముందుగానే జమచేస్తాం
- రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం ద్వారా పెండింగ్ అంశాలను పరిష్కరించాలి
- సమ్మక్క సాగర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాల
- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ

5



## ఓట్ల కోసమే దేశభక్తి సర్టిఫికెట్లు

- దేశభక్తులు అంటే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- అలాంటి నాయకులతో ఒవైసీలను పోల్చడం విడ్డూరం
- ఒవైసీ బ్రదర్స్‌పై రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది
- తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** ఒవైసీ బ్రదర్స్ దేశభక్తులంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసలు కురిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. దేశభక్తులు అంటే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అని.. అలాంటి నాయకులతో ఒవైసీలను పోల్చడం విడ్డూరమన్నారు. కేవలం ఓట్ల కోసమే ఓవైసీలను సీఎం పొగుడుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రి వద్ద.. మిగతా5లో...

